www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 53 | కరీంనగర్

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45

Karimnagar | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

39 Years of Excellence 1986-2024

తెలుగు రాష్ట్రాలు గర్వించేలా... తెలుగు విద్యార్థి గర్వపడేలా...

Infinity Learn BY SRI CHAITANYA

IIT JEE ADVANCED ఫలితాల్లో శ్రీచైతన్య హైదరాబాద్ విద్యార్థుల విశ్వరూపం

(మాదాపూర్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లు)

ALL-INDIA ALL CATEGORY BELOW 10 RANKS

ఆలిండియా RANK	Name	H.T. NO
1	BIBASWAN BISWAS*	245058146 (SC)
3	SALLURI VIVEK	246133127 (SC)
4	VASANTA SRIRAJ	246162238 (ST)
5	HIMANSHU THALOR*	242050438 (OBC)
6	RAJDEEP MISHRA*	241016176
8	P V S D SAI MOHITH	246008172 (EWS)
9	M E VENKATA PARTHIV	246162250 (EWS)
10	A S S D B SIDHVIK SUHAS	246119101

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో శ్రీచైతన్య సాధించిన టాప్ 1000లోపు 203 ర్యాంకులు

RANK	Name
106	ADITYA ADHANA
112	CHELLURI CHAKRADHAR
120	VAIDIK
122	POTTA NISWANTH
123	SREEKANTH M
124	AYUSH GANGAL
125	MANOJ SOHAN GAJULA
135	ANVESH SUBHAM PRADHAN
142	MEDIKONDURI AARYAN SRIRAM
145	KRISHNA AGRAWAL
149	VISHARAD SRIVASTAVA
150	AKASH KUMAR
152	ARYAN GUPTA
154	BATCHU ADWAITH
156	AARUSH
160	ARCHIT RAHUL PATIL
164	ABHINAV V
165	MARADANA SAI SIVA LOCHAN
167	DORISALA SRINIVASA REDDY
169	KASAVAJJALA SAI SHREYAS
172	P NIKHIL CHANDRA
175	PALAGIRI SATHISH REDDY
178	KRISH JAIN
180	SOHAM DANGE
181	YALAMARTHI SATYA SRI NEELESH
183	GADE V S S R K TEJAS REDDY
185	REDDI ANIL
192	MAVURU JASWITH
204	GUNTAKANTI SAI GOUTHAM
206	INAPAKURTI RAJESH
207	AIKLAVYAVEER SINGH RANA
210	GAUTHAM TATHANDA
213	T SAI DHEERAJ
214	AKARSH RAJ SAHAY
215	YENDIKATLA TAGORE RAVINDRA SREE
219	SHREYAS ASTHANA
223	GURRAM HARI CHAITANYA
224	ARMAN SINGHAL
227	KUMARAKALVA PRABHAKAR REDDY
228	RACHIT AHUJA
233	KONDREDDY SAI HANEESH REDDY
235	MUDDA MANIKANTA PRUTHVI RAJ
238	JULAPELLY HANIKAR RAO
242	AVTANSH GARGYA
244	SIDDU CHANDRA TEJA
248	INESH AGGARWAL
249	SALLURI VIVEK
252	GOLLA LEKHA HARSHAA
253	DESU G V N S ARYA CHARAN
259	PALAKSH GOYAL
260	DIVYAANSH PANKAJ NARKHEDE
264	ARNAV GARG
274	KODALI RAMANA GOPAL
275	SIDDHANT AGRAWAL
283	DHRUV GAUD
297	SHREYAS BALLATIGI
299	ADITHYA A
304	SHUBHRADEEP PAUL
308	KUNTIMADDI HARI HARA TEJA
311	MD KHAJA GHOUSE MOHIUDDIN
318	SRUTARSHI TRIPATHI
326	DHANUKONDA SRINIDHI
333	MURARI GANESH SAI
334	GUNDA GNANESH
339	YASH VASHISHT
353	SIKHAKOLLI GURU SAI TEJA
355	VENNELA NITHEESH KUMAR
369	YASHDEEP SINGH
379	ALAPATI PURNA PRITAM REDDY
384	TUSHAR
393	POLAMARASETTY KARUNYA
395	KESHAV NAVANDAR
399	ANNEPU SATWIK
401	RAMANATHI SRI HARINATH
402	KOTHA HARDHIK REDDY
405	BETHI PRIYESH REDDY
406	THORAT ARNAV GORAKSHNATH
410	AVVARU YASASVI
420	ANNAREDDY VENKATA TANISH REDDY
421	SANVI JAIN
431	AILONI SAHASRANSH REDDY
435	GURNOOR SOHAL
436	RAMIREDDYGARI SURENDHAR REDDY
440	KUSUKUNTLA VISHAL REDDY
454	THAMATAM JAYADEV REDDY
465	ANJAN SINGLA
467	SHUBHAJEET DAS
470	KRISH NARSARIA
481	ANURAG KISHOR PATIL
484	PRABHNOOR
494	VASANTA SRIRAJ
495	VISHRUT GURRALA
508	KANJULA SUMANTH REDDY
509	DEVESH MARYA
519	SATHVIK PRABHU
522	SANNAPUREDDY RAHUL REDDY
525	RAHUL RAO
544	NIKET GARG
551	KESHAV KAUSHIK
556	LUKKA AKSHARA
573	SUVIT VISHWAKARMA
579	PANCHANENI ASHWIN RAO
591	SHOURYA AGARWAL
599	PULIGADDA SUHAS
600	GOLLAPALLI SURYA VENKATA MANIDEEP
604	CHIRUVELLA GAGAN CHANDRA SAI RAM
617	BOREDDY SRI SAI ABHINAV REDDY
620	LAKSHIT JAIN
645	SRINIVAS REDDY GUNTAKA
647	ADITYAVARDHAN SRIVASTAVA
658	KAKUMANU DHANUSH
662	RACHIT TUSHARBHAI JANI
670	DASARI UPENDRA
671	KARTIK GOYAL
685	PEDAPROLU LAKSHMI KUSHAL
690	KOLLI SURYA SHASHANK
693	THOTA DHEERAJESWAR
694	MARISETTI SAI CHARAN
696	ISTESAM AHMED
704	MUTHYAPU MANVIK
708	CHESTA JAIN
712	YERRAMAHGARI RAM CHARAN GOUD
713	BOOSARAJU SACHIN
714	JALAGAM SAI RISHITH
716	SUJAL SATISH MOTAGI
720	THIRAPATI PRUDHVI REDDY
724	LAKSHAY KUMAR
725	BUGADA ROOPANSHA
729	KANAKALA JASWANTH KUMAR
740	PRIYAL PATEL
764	ADISH GUPTA
767	NANNAPANENI HARSHA KIRAN
772	NITHISH B
779	BUDDA TANMAY
780	MOYYA HARSHA VARDHAN
784	AYUSH RAI
787	DOLLA SHRIRAM
792	KALLU VENKATA PRASUN
795	AARON JASON BAPTIST
802	KOLLI KARNAKAR REDDY
803	RAMALINGAM NAIDU ALLU
804	NEELA PRATHIK KUMAR
807	GOVINDU SIDHARTHA REDDY
808	DHRUV MUNDRA
809	SAGARIKA SINHA
813	MOHAMMAD ASAD UR RAHMAN NISAR
836	ADITYA GARG
838	SWAMINATH SHIJU
839	PAKALA TARUN REDDY
844	ERANKI VENKATA JHANANI
845	VADDAMANU AAKASH AADHITHYA
846	PUNEETH NETTEM
852	KONCHADA HARSHITH SUBUDHI
873	CHALLARAPU ABHIRAM
874	RISHABH PARWAL
879	KORADA JAYAVARDHAN
880	PATURI HEMANTH SAI
891	DHAIRYA GOYAL
898	M B THEJESSHWAR
899	VINAYAK CHANDRA SRIVASTAVA
909	LEKHYA PILLARIKUPPAM
926	RATTANDEEP SINGH PUAR
928	PENUGONDA VENKATA SRINIVAS
929	HARI SAI SRI TEJA DIKSHITH
935	PONNAGANTI PAVAN KUMAR
944	KARRI VENKATA KARRENNA VYBHAV
945	RAMAGIRI SATHWIK
973	MUTHU S
976	NALLA NANDAN SANTOSH
997	NIHAR CHOUHAN
998	LAKKIREDDY DIXIT REDDY
999	TELAGAMSETTY MANIKANTA SAI
1000	PEMMASANI SRINAADD

Congratulations

IIT-JEE MAIN & ADVANCED LONGTERM 2025

క్లాసులు 15 జూన్ 2024 నుండి ప్రారంభం

ADMISSIONS OPEN

HYDERABAD
BOYS RESIDENTIAL - 91000 65899 / 91774 22235, 87126 00768 / 87126 00769
GIRLS RESIDENTIAL - 91770 46533 / 91000 91871, 89779 05063 / 89779 05064
DAY SCHOLARS - 99486 76603 / 98661 08338

ALL INDIA / STATE RANKS	JEE MAIN-2024	JEE ADV-2024	AP EAPCET	TS EAPCET
<=2500	100%	100%	80%	80%
<=5000	100%	100%	60%	60%
<=10000	75%	75%	30%	30%
<=20000	50%	50%	20%	20%
SC/ST/PW BEST RANKERS	60%	60%		

*Best of one is taken into Consideration

Scan QR code for WEBSITE

ADMISSIONS OPEN
Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
COACHING CENTRES
www.srichaitanyaknowledgehub.com

KUKATPALLY : 91774 44352
AMEERPET : 95151 11054
KONDAPUR : 95151 11428
VISAKHAPATNAM : 91774 44307
DILSUKHNAGAR : 91774 44326
HIMAYATNAGAR : 91774 44341
TRIMULGHERRY : 91774 44837

"T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback | *DLP / AITS

విద్యతోనే విజ్ఞానం వికసిస్తుంది

కథలాపూర్, జూన్ 9: సమాజంలో విద్యతోనే విజ్ఞానం వికసిస్తుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఓ ప్రైవేట్ స్కూల్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యను కేవలం వ్యాపార కోణంలో చూడకుండా సేవా దృక్పథంతో ముందుకు సాగించాలన్నారు. కార్యక్రమంలో కళాధార విద్యాసంస్థల చైర్మన్ గడ్డం భూమారెడ్డి, చల్మెడ లక్ష్మీనర సింహారావు, పారమిత విద్యా సంస్థల చైర్మన్ ప్రసాద్ రావు, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి, తదితరులు పాల్గొన్నారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ముగిసిన గీతా జ్ఞాన యజ్ఞం

మల్లాపూర్, జూన్ 9: మండల కేంద్రం శివారులోని వాసవి మాత ఆలయంలో 15 రోజులుగా జరుగుతున్న గీతా జ్ఞాన యజ్ఞం కార్యక్రమం ఆదివారం ముగిసింది. గీతా సత్సంగం మెట్‌పల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు బీలమ తుల చత్రపతి గీతా పారాయణం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా పలువురు భక్తులు తమ తమ అభిప్రాయాలను తెలియజేసి నివృత్తి చేసుకున్నారు. మల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సాతా రం శ్రీనివాస్, శివ శ్రీనివాస్, శివ రాంకిషన్, గాదె మనోహర్, సంగేమ్ శ్రీనివాస్, సంఘం సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సోమవారం | 10-6-2024 | పేజీలు: 10+8 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 53 | శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మఋతువు, జ్యేష్ఠమాసం, శుక్లపక్షం; తిథి: చవితి సా. 4.15 తదుపరి పంచమి; నక్షత్రం: పుష్యమి రా. 9.40 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె.ఉ.6.28; దుర్ముహూర్తం: మ.12.40-1.32, మ.3.16-4.09; అమృతఘడియలు: మ.2.54-4.36; రాహుకాలం: ఉ.7.30-9.00; సూర్యోదయం: 5.44; సూర్యాస్తమయం: 6.45 | కరీంనగర్★★

Karimnagar | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామ శివారులో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్



- 'మిషన్ భగీరథ'పై సమగ్ర సర్వే
- జిల్లాలో ఇంటింటా వివరాల సేకరణకు కార్యాచరణ
- కేంద్రం వాటా నిధులు రాబట్టేందుకే...
- నేడు జగిత్యాల, ధర్మపురి, కోరుట్లలలో శిక్షణ సమావేశాలు
- జిల్లాలో ఒకటి, రెండు రోజుల్లో ప్రారంభం కానున్న సర్వే
- పది రోజుల్లో పూర్తి చేయడానికి నిర్ణయం
- జిల్లా వ్యాప్తంగా 2,26,385 ఇంటి నల్లా కనెక్షన్లు.
- 897 వాటర్ ట్యాంకులు... 3,074 కిలోమీటర్ల పైప్‌లైన్



నల్లాల లెక్క.. ఇక పక్కా..

జగిత్యాల, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరాల మేరకు తాగునీటిని అందించేందుకు ప్రణాళికలు తయారు చేయడంలో భాగంగా మిషన్ భగీరథ నీరు, నల్లా కనెక్షన్ల పనితీరుపై సమగ్ర సర్వే చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందుతుందా...? వచ్చే నీరు సరి పోతుందా..? అనే విషయాలు తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్ట నున్నారు. జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో రానున్న ఒకటి రెండు రోజుల్లో సర్వేను ప్రారంభించి కేవలం పదిరోజుల వ్యవధిలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు కసరత్తులు చేస్తున్నారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి నిర్వహణ నిధులు మంజూరు కావాలంటే సమగ్ర సర్వే చేసి ఆన్‌గోయింగ్ ప్రాజెక్టు కింద మిషన్ భగీరథను చూపించాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర సర్వేకు దేశించిందని సంబంధిత వర్గాలు అంటున్నాయి.

జిల్లాలో మిషన్ భగీరథ పరిస్థితి ఇలా..

జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం డబ్బ వాటర్ గ్రిడ్, ధర్మపురి, ధర్మారం గుట్ట వాటర్ గ్రిడ్‌ల ద్వారా మిషన్ భగీరథ నీటిని అధికారులు సరాఫరా చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 2,074 కిలో మీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేసి 897 వాటర్ ట్యాంకులకు నీటిని అందిస్తున్నారు. జిల్లాలోని ఆయా గ్రామాలు, పట్టణాల్లో సుమారు 2,26,385 ఇంటింటి నల్లా కనెక్షన్లకు నీటి సరాఫరా చేస్తున్నట్లు ప్రస్తుతం మిషన్ భగీరథ అధికారుల వద్ద ఉన్న రికార్డులు చెబుతున్నాయి.

క్షేత్ర స్థాయిలో పరిస్థితి తెలుసుకునేందుకు...

గతంలో బీఆర్ఎస్ సర్కారు గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం కింద ట్యాంకులు నిర్మించింది. మనిషికి కనీసం వందలీటర్ల నీటిని అందించేందుకు ప్రణాళికలు తయారు చేసింది. అయితే చాలా చోట్ల నీరు సరాఫరా కావడం లేదు. గ్రామంలో చివరి వరకు నీరందక ఇబ్బంది పడాల్సి వస్తోంది. రూ. కోట్లు వెచ్చించి నిర్వహిస్తున్నా ప్రజల అవసరా లు తీర్చడం లేదని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయాలని నిర్ణయించింది. ప్రతి ఇంటికి ఉద్యోగి వెళ్లి కుళాయి ఉందా...? స్వచ్ఛమైన నీళ్లు వస్తున్నాయా...? తదితర విషయాలు తెలుసుకోనున్నారు. ప్రతి మనిషికి కనీసం 40 లీటర్ల నీటిని అందించడం సర్కారు బాధ్యత కావడంతో సర్వే అనివార్యమైందని అధికార వర్గాలు అంటున్నాయి. ఇలా చేయడం ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులు పక్కాగా తెలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

పంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో...

గ్రామపంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో సిబ్బంది సర్వే చేపట్ట నున్నారు. విస్తీర్ణం పెద్దగా ఉండే గ్రామాల్లో సర్వే చేసేందుకు అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు, ఇతర ఉద్యోగుల సహకారాలు తీసుకునే అవకాశం ఉంది. రానున్న రెండు, మూడు రోజుల్లో సర్వే ప్రారంభించి వచ్చే పది రోజుల్లో సర్వే పూర్తి చేసి సంపూర్ణ వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరచనున్నారు. ఆన్‌లైన్‌లోనే నివేదికను ప్రభుత్వానికి అందించనున్నారు.



లోపాలు బయటపడేనా...

జిల్లాలో మిషన్ భగీరథ పథకం పనితీరులో ఉన్న లోపాలు సర్వేతో నైనా బయటపడుతాయన్న ఆశతో లబ్ధిదారులున్నారు. మిషన్ భగీరథ కింద పలు ప్రాంతాల్లో వ్యాపార, వాణిజ్య కాంప్లెక్స్‌లకు సైతం కనెక్షన్లు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సిబ్బంది చేతా వాటం, అదనపు ఆదాయానికి ఆశపడి నీటి సరఫరా వ్యవస్థను అస్తవ్యస్తం చేశా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పలు కాలనీల్లో ఎత్తయిన ప్రాంతాలకు నీరు రాకుండా, లోతైన ప్రాంతాల్లో నీరు వృథా అవుతోంది. ప్రస్తుతం చాలా గ్రామాల్లో నీటి ఎద్దడికి సంబంధిత లోపాలే కారణం అవుతున్నాయి. దీనికి తోడు మిషన్ భగీరథ ట్యాంకులు, పైప్‌లైన్ నిర్మాణ సమయాల్లో సైతం అవినీతి, అక్రమాలు జరిగాయని అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ట్యాంకులు నిర్మించకుండానే రికార్డుల్లో నమోదు చేయ డం, మరికొన్ని ప్రాంతాల్లో నాసిరకం సామగ్రి వినియోగించడం వంటివి చోటుచేసుకున్నట్లు విమర్శలున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహించ నున్న సమగ్ర పరిశీలనలోనైనా పలు లోపాలు బయటపడే అవకాశాలు న్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

నేడు జిల్లాలో మూడు ప్రాంతాల్లో శిక్షణ తరగతులు..

జిల్లాలోని మూడు ప్రాంతాల్లో సర్వేలో పాల్గొనే సిబ్బం దికి శిక్షణ తరగతులను ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నారు. జగిత్యాల పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల ఆడిటోరియంలో, ధర్మపురి నియోజక వర్గంలోని వెల్గటూరు, కోరుట్ల నియోజక వర్గంలోని మోహన్‌రావుపేట ఫంక్షన్‌లో హాలులో శిక్షణ తరగ తులను నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రెండు విడతలుగా శిక్షణను అందించి దిశానిర్దేశం చేయనున్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కలెక్టరేట్ కార్యాలయంలో గల ఆడిటోరియంలో నిర్వహించనున్న శిక్షణ తరగతులకు హాజరుకానున్నట్లు సంబంధిత వర్గాలు అంటున్నాయి. ఎక్కడికక్కడ ఉద్యోగులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చి విధి విధానాలు వివరించనున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,200 ఎన్యుమరేటర్లు సర్వేలో భాగస్వామ్యం కానున్నారు. ఇందులో పంచాయతీ సెక్రెటరీలు, కారోబార్, ఏపీఎం, ఫీల్డ్ అసిస్టెంట్ లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు ఉన్నారు.

వివరాల సేకరణ ఇలా...

ఒక్కో ఉద్యోగి రోజుకు 25 నుంచి 30 ఇళ్లకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించనున్నారు. దీని కోసం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజుల ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ సిబ్బంది, కార్యదర్శులు పనిచేయనున్నారు. సర్వే లు సేకరించిన వివరాలను ప్రత్యే క యాప్‌లో నమోదు చేస్తారు. నల్లా కనెక్షన్ ఉందా...పని చేస్తుం దా...నీరు సరిపోయేంత అందు తుందా...పైప్‌లైన్ ద్వారా నీరు వస్తోందా...ఎన్ని రోజులకు ఒక సారి వస్తోంది...తదితర వివరాల ను సేకరిం చి యాప్‌లో నమోదు చేస్తారు. అదేవిధం గా లబ్ధిదారుని పేరు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు, సెల్ నంబర్ ఆధార్ సంఖ్య, ఇంటి నంబర్, కులం ఇతర వివరాలను నమోదు చేస్తారు. లబ్ధిదారునితో కలిపి ఇంటి ఫొటో, నల్లా ఫొటోను సైతం జతపరుస్తారు. నమోదు తదుపరి సెల్ నంబరుకు ఓటీపీ వస్తోంది. దాని ఆధారంగా నిజమైన లబ్ధిదారుడా... కాదా.. అన్నది ధ్రువీకరించి సమాచారాన్ని పొందుపరుస్తారు. అనంతరం వాటర్ గ్రిడ్ పథకాలు, వాటి వద్ద నిర్మాణం చేసిన ఇతర కట్టడాలు, వాటి ద్వారా సరాఫరా వ్యవస్థలను సైతం పరిశీలించి నివేదిక సమగ్ర వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నారు.

పకడ్బందీగా సర్వే పూర్తి చేస్తాం

ఒంటెరు దేవరాజు, జిల్లా పంచాయతీ అధికారి



జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు మిషన్ భగీరథ సమగ్ర సర్వేను పూర్తి చేస్తాము. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే జూమ్ మీటింగ్ ద్వారా ఉద్యోగులు, సిబ్బందికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాము. జిల్లాలో శిక్షణ తరగతులను నిర్వహించి ఒకటి, రెండు రోజుల్లో సర్వేను ప్రారంభించనున్నారు. సుమారు పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నాము. సంబంధిత ప్రత్యేక యాప్‌లో వివరాలను నమోదు చేసి ఆన్‌లైన్ విధానంలో ప్రభుత్వానికి నివేదించనున్నాము.

గాయత్రి బ్యాంకులో వైఎల్ఎన్ఎస్ బ్యాంకు విలీనం

బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్

జగిత్యాల అర్బన్, జూన్ 9: ఈ నెల 10నుంచి తెలంగాణ యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు(వైఎల్ఎన్ఎస్) తెలంగాణలోని జగిత్యాలకు చెందిన గాయత్రి బ్యాంకు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నందు విలీనం చేసేందుకు సమ్మేళన పథకాన్ని భారతీయ రిజర్వు బ్యాంకు ఆమోదించిందని బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విలీనం అనంతరం సదరు బ్యాంకుకు చెందిన ఆరు శాఖలు గాయత్రి బ్యాంకు బ్రాంచీలుగా పనిచేస్తాయన్నారు. ప్రస్తుతం 39 బ్రాంచీలతో పనిచేస్తున్న గాయత్రి బ్యాంకు శాఖలు ఈ విలీనంతో 45కు చేరుకుంటాయన్నారు. ఈ యేడాదికి 60 బ్రాంచీలకు పెంచడమే లక్ష్యంగా బ్యాంకు పనిచేస్తుందన్నారు. వినియోగదారులు నిరంతరం తమ మద్దతును అందించాలని కోరారు.

నరసింహుని సన్నిధిలో అదనపు కలెక్టర్ పూజలు



అద్దాల మండపంలో అదనపు కలెక్టర్ కుటుంబసభ్యులు

ధర్మపురి, జూన్ 9: ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దివాకర టీఎస్ కుటుంబ సభ్యులు ఆదివారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అనంతరం వారందరు స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు అశ్విన్‌కుమార్, వంశీకృష్ణ వారిని ఘనంగా ఆశీర్వదించారు. అదనపు కలెక్టర్ దంపతులకు ఆలయ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహుకరించి సత్కరించారు. అలాగే వారందరు అనుబంధ ఆలయాలను, అద్దాల మండపాన్ని కూడ సందర్శించారు. అంతకు ముందు యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల టౌన్, జూన్ 9: జగిత్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు రుద్రంగి ప్రభాకర్ శర్మ, మాజీ కౌన్సిలర్ హరీష్ సతీమణి పద్మలు గౌరవఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వంగెపెల్లి రామ్మోహన్‌రావు తండ్రి మురళిధర్‌రావు గుండె పోటుతో మృతి చెందగా ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే డాక్టరు సంజయ్‌కుమార్ బాధితకుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ ఢిల్లీ రామరావు, ఎంపీటీసీ సుధాకర్‌రావు, మాజీ సర్పంచ్‌లు విజయరంగ రావు, నారాయణరావు, మాజీ ఎంపీటీసీ నర్సింహ రెడ్డి,నాయకులు తిరిపెల్లి రాజయ్య, కాలువ రాజనర్సు తదితరులు ఉన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ జవ్వాజి శంకర్



మాట్లాడుతున్న జవ్వాజి శంకర్

జగిత్యాల అర్బన్/మల్యాల జూన్ 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం జగిత్యాలలో, మల్యాల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ జవ్వాజి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 250గజాల ఇంటిస్థలం కేటాయింపును నిజమైన ఉద్యమకారునికి అందేలా చూడాలని, తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని, ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ఉద్యమకారుల సంక్షేమార్థం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘ బాధ్యులు శ్రీనివాస్ గౌడ్, భూమి రమణకుమార్, మరాటి గంగారెడ్డి, జుట్టు శంకర్, మేరుగు గంగస్వామి, కొండ్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు



కథలాపూర్‌లో స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

కొడిమ్యాల, జూన్ 9: భారత ప్రధానిగా నరేంద్రమోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేయగా, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు కేంద్ర మంత్రి వర్గంలో చోటు దక్కినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని అంగడి బజారులో మండల బీజేపీ అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు టపాసులను కాల్చారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేసి సంబురాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, శ్రీనివాస్, జనార్దన్, దేవయ్య, రాజు, శంకర్, నరేష్ ఉన్నారు.

కథలాపూర్: కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు కేంద్ర మంత్రి పదవి కేటాయించడంపై కథలాపూర్‌లో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కేంద్ర కేబినెట్‌లో మంత్రి పదవి దక్కడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. బస్టాండ్‌లో టపాకులు పేల్చి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, కొన్రెడ్డి జలంధర్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, కల్లెడ ప్రసాద్, బద్రి సత్యం, వంగరి రాజారాం ఉన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

జగిత్యాల అర్బన్, జూన్ 9: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సంఘ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, పెన్షనర్లకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, జూలై తర్వాత మరో డీఏ కూడా కలిస్తే ఐదు డీఏలకు చేరుతాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘ బాధ్యులు విజయ్, హన్మంతరెడ్డి, విశ్వనాథం, ప్రకాష్‌రావు, యాకుబ్, అశోక్‌రావు, సత్యానారాయణరావు తో పాటు సంఘ సభ్యులు, వివిధ మండలాల సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెగడపల్లి, జూన్ 9: పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన ముంజె తిరుపతిగౌడ్ అనే వ్యక్తికి చెందిన గేదె విద్యుదాఘాతంతో మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ముంజె తిరుపతి గౌడ్‌కు చెందిన గేదెను ఆదివారం ఉదయం ఎప్పటిలాగానే మేతకై వెల్లగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేతమేస్తుండగా ప్రమాదవశాత్తు ఎర్త్ వైరు తగిలి విద్యుదాఘాతంతో గేదె మృతి చెంతినట్లు తెలిపారు. విద్యుదాఘాతంతో మృతి చెందిన గేదె ఖరీదు రూ. 50 వేలు ఉంటుందని బీమా అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

మహిళా సంఘాల సమస్యలను పరిష్కరిస్తా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, జూన్ 9: మహిళా సంఘాల సమస్యలను పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధర్మపురి మున్సిపాలిటీకి సంబంధించిన మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీ ఉద్యోగులు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ గత 2018 నుంచి 2024 వరకు మహిళా సంఘాలు బ్యాంకులో తీసుకున్న రుణాలకు వడ్డీలేని రుణం వర్తించకపోవడం బాధాకరంగా ఉందని తెలిపారు. 2023, 2024 లో ప్రభుత్వాలు వడ్డీలు విడుదల చేయగా ధర్మపురి ఎస్‌హెచ్‌జీ మహిళలకు వడ్డీలు వచ్చేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలు నేరుగా తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. రావడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు, ఆర్పీలకు తాను అండగా ఉంటానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, ధర్మపురి మున్సిపల్ 11 వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, అంబారిపేట మాజీ సర్పంచ్ జితేందర్‌రెడ్డి, ఆర్పీలు పాల్గొన్నారు.



కొండగట్టులో గండ దీపం వద్ద లక్ష్మణ్‌కుమార్ మొక్కులు

- **అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి..**

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆంజనేయస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. విప్ వెంట కాంగ్రెస్ నాయకులు జితేందర్‌రెడ్డి, శైలేందర్‌రెడ్డి, ఆదిరెడ్డి, ముత్యాల నర్సింహారెడ్డి, వంశీ తదితరులు ఉన్నారు.

వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

మెట్‌పల్లి రూరల్, జూన్, 9: మండలంలోని ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని జగ్గసాగర్, ఆత్మనగర్ గ్రామాల ముదిరాజ్‌లు పెద్దమ్మ తల్లికి బోనాల సమర్పించడం ఆనవాయితీగా జరుపుతున్న పండుగను వైభవంగా జరిపారు. ఇరు గ్రామాల మధ్య ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ఉదయం నుంచి అమ్మ వారికి నిర్వహ కులు ప్రత్యేక పూజలు జరిపారు. ఇరు గ్రామాల ప్రజాలతో పాటు మండలంలోని భక్తులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు బోనంతో ఆలయం చుట్టూ ప్రదిక్షణ చేసి అమ్మ వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆత్మకూర్ గ్రామాల్లో ముదిరాజ్‌లు పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముదిరాజ్‌లు, భక్తులు పాల్గొన్నారు.



జగ్గసాగర్‌లో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

కొడిమ్యాల: మండల కేంద్రంలో, మండలంలోని చెప్యాలతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం పెద్దమ్మ బోనాల పండగను ముదిరాజులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు ఇంటికొక్క బోనం నెత్తిన పెట్టుకొని ఆలయాలకు డప్పు చప్పుళ్లతో, యువకులు నృత్యం చేస్తు వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పిల్లా పాపలను చల్లంగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు, సభ్యులు, గ్రామాల ప్రముఖులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలోని అమ్మవారికి నిర్వహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని భక్తులు అమ్మవారికి పూజలు జరిపారు. అనంతరం భక్తులు పోచమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ కుల సంఘం అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, కులసభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడి మృతి

గొల్లపల్లి, జూన్ 9: గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామంలో జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై ట్రాలీ ఆటో-ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ గడ్డం జలేందర్ (34) అనే యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై చిర్ర సతీష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలో చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన గడ్డం జలేందర్ మల్యాల మండలం లంబాడి పల్లెలో తన అమ్మమ్మ ఊరిలో నివాసముంటున్నాడు. కొన్నేళ్ల క్రితం వరకు ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఇటీవలే సొంత గ్రామానికి వచ్చాడు. మళ్లీ గల్ఫ్ దేశం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాడు. అందులో భాగంగా పనుల నిమిత్తం ఈ నెల 8న తన సొంత గ్రామమైన మండలంలోని చిల్వాకోడూర్ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వచ్చి పనులు ముగించుకుని అమ్మమ్మ ఊరి వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో బీడీల గంపను బీడీ ఆఫీస్‌లో దింపి ధర్మారం వైపు బయలుదేరిన ట్రాలీ ఆటోను డ్రైవర్ అతి వేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్రవాహనం నడుపుతున్న జలేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన జగిత్యాల జిల్లా ప్రధానాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడి వైద్యుల సూచన మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించి ఓ ప్రైవేట్ అసుపత్రిలో వైద్యచికిత్సలు చేయిస్తున్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో ఇరు గ్రామాల్లో తీరని విషాదం అలుముకుంది. మృతుడికి భార్య సుప్రియ, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు క్రీడా నైపుణ్య పరీక్షలు

గణేశ్‌నగర్, జూన్ 9: శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణా ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీపీఈసెట్-2024)లో భాగంగా సోమవారం ఉదయం 6:30 పురుష అభ్యర్థులకు శారీరక సామర్థ్య, క్రీడానైపుణ్య పరీక్షలు ప్రారంభమవుతాయని టీజీ పీఈసెట్ కన్వీనర్ ఆచార్య రాజేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ప్రారంభమయ్యే పరీక్షల నిర్వహణ కార్యక్ర మంలో రాష్ట్రంలోని వివిధ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల ఆచార్యులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన కోచ్‌లు, పరీక్షల నిర్వహణాధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. పురుష అభ్యర్థులకు 100 మీటర్లు, 800 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్, ఒక విభాగంలో నైపుణ్య పరీక్షను అలాగే మహిళా అభ్యర్థులకు 100 మీటర్లు, 400 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్ , ఒక విభాగంలో నైపుణ్య పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. 13వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

శంకరపట్నం, జూన్ 9: మండలంలోని కేశవపట్నం శివారులో కరీంనగర్ వరంగల్ రహదారిపై ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన పిట్టల మహేష్, నర్సింగోజు అరవింద్ ద్విచక్రవాహనంపై కరీంనగర్ వెళ్తుండగా హుజూరాబాద్ వైపు వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మహేష్ ఇంటర్ చదువుతుండగా, అరవింద్ పదో తరగతి పూర్తి చేసుకున్నట్లు సమాచారం.

నెత్తురోడిన రహదారులు

- వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో ప్రమాదాలు
- ఏడుగురి మృతి, మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

పెబ్బేరు/ సదాశివపేట/ కృష్ణకాలనీ, జూన్ 9: రాష్ట్రంలో ఆదివారం రహదారులు నెత్తురోడాయి. వనపర్తి, సంగారెడ్డి, భూపాలపల్లి జిల్లాల్లో జరిగిన మూడు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు మృతి చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గుజరాత్‌కు చెందిన జైన సాధువులు విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, ప్రియాంకర్ రాజ్, భగవాన్‌భాయ్, హేమల్ ప్రవీణ్‌షా, పునీత్ మహరాజ్ మత ప్రచారం నిమిత్తం కాలినడకన బయలుదేరి శనివారం రాత్రి వనపర్తి జిల్లా రంగాపురం గ్రామంలో బసచేశారు. తిరిగి ఆదివారం తెల్లవారుజామున బయలుదేరిన వారిని రంగాపురం శివారులో హైదరాబాద్ వైపు నుంచి కర్నూల్ వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో భగవాన్‌భాయ్(36), హేమల్ ప్రవీణ్‌షా (32) అక్కడికక్కడే మృతి చెందగా, విజ్ఞాన్ ప్రజ్ఞ మహరాజ్, పునీత్ మహరాజ్, ప్రియాంకర్ రాజ్ తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పునీత్ మహరాజ్(50) మృతి చెందారు. మిగిలిన ఇద్దరినీ మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంగారెడ్డి జిల్లాలో జరిగిన మరో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉన్నాల్ గ్రామానికి చెందిన దంపతులు హజీ షాబాజ్ కుటుంబంతో కారులో ఆదివారం హైదరాబాద్ నుంచి బీజాపూర్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామ సమీపంలో మహారాష్ట్రకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ అతివేగంగా వారి కారును ఢీకొట్టింది. అదే సమయంలో జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తమిళనాడుకు చెందిన ఓ ఆయిల్ ట్యాంకర్ కూడా బలంగా కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు లారీల మధ్యన కారు ఇరుక్కుని నుజ్జునుజ్జయ్యింది. ఈ ప్రమాదంలో షాబాజ్ భార్య నస్రీన్ బేగం(35), మహారాష్ట్రలోని ముంబైకి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ మృత్యుంజయ్ దూబే(45) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన హజీ షాబాజ్, అతడి కుమారులు జునైద్, అబ్దుల్లాతో పాటు, మరో లారీ డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. ఘటనలో భూపాలపల్లి జిల్లాలో ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి జిల్లా కమలాపూర్‌కు చెందిన రేగళ్ల నరేశ్(38), రేగళ్ల ప్రమోద్ (24), రేగళ్ల సిద్దు పని నిమిత్తం ఒకే బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మేడారం నుంచి భూపాలపల్లికి వెళ్తున్న కారు అదుపుతప్పి కమలాపూర్ వద్ద వీరి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో ప్రమోద్ మృతి చెందగా.. సిద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.


సంగారెడ్డి జిల్లాలో జరిగిన ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

విజయవాడ-హైదరాబాద్ హైవేపై దోపిడీ

- కారులో నిద్రిస్తున్న వారిపై దుండగుల దాడి
- ఆపై రూ.3 లక్షల విలువైన ఆభరణాల చోరీ
- నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఘటన

చిట్యాల రూరల్, జూన్ 9: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున దారిదోపిడీ జరిగింది. సుదీర్ఘ ప్రయాణంతో అలసిపోయిన దంపతులు హైవే పక్కన బస్‌బే మార్గంలో కారులో విశ్రాంతి తీసుకుంటుండగా దొంగలు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన పంచాక్షరి-అఖిల దంపతులు. వీరికి ఏడాదిన్నర కుమారుడు దేవాంశ్ ఉన్నాడు. పంచాక్షరికి సోదరి శ్రుతి ఉంది. పంచాక్షరి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థలో, శ్రుతి మరో సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం తోట్లపాలెం నుంచి పంచాక్షరి-అఖిల దంపతులు, వారి కుమారుడు దేవాంశ్, శ్రుతి కలిసి కారులో శనివారం హైదరాబాద్‌కు బయలుదేరారు. విజయవాడ-హైదరాబాద్ హైవేలోని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తికి వచ్చేసరికి కారు నడుపుతున్న పంచాక్షరి అలసిపోయాడు. నిద్ర వస్తుండటంతో ఆదివారం వేకువజామున 2.30 గంటలకు కారును సర్వీస్ రోడ్డులోని బస్‌బేలో ఓ ట్రాలీ వెనుక వాహనాన్ని నిలిపాడు. కార్ డోర్‌లాక్ వేసి లోపల నిద్రించారు. సుమారు 3.45 గంటల ప్రాంతంలో ఇద్దరు దొంగలు ముఖం కనబడకుండా వస్త్రాలు కట్టుకుని పెద్దబండరాయితో కారు ముందుభాగంలోని కుడి, ఎడమవైపు అద్దాలను ధ్వంసం చేశారు. ముందుసీట్లలో నిద్రిస్తున్న పంచాక్షరిని, శ్రుతిని కారులోంచి బయటకు లాగి రాళ్లతో దాడి చేసి గాయపరిచారు. పంచాక్షరి వేలికి ఉన్న 10 గ్రాముల బంగారు ఉంగరం, శ్రుతి మెడలోని 10 గ్రాముల బంగారు గొలుసు, అఖిల మెడలోని 3 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని సమీపంలోని తోటలోకి పారిపోయారు. దుండగుల దాడిలో గాయపడిన పంచాక్షరి, శ్రుతిలను గమనించిన ఓ వ్యాన్ డ్రైవర్ తన వాహనాన్ని ఆపి.. వారిని చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రికి, అక్కడి నుంచి నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తీసుకెళ్లాడు. కాగా, దోపిడీ జరిగిన ప్రాంతాన్ని నల్లగొండ ఎస్పీ చందనాదీప్తి ఆదివారం పరిశీలించారు.

అమరావతిలో మొదలైన పనులు

200 పొక్లెయిన్లతో జంగిల్ క్లియరెన్స్.. పిచ్చి మొక్కలు తొలగింపు

- రహదారుల బాగు పనులు షురూ
- ఆగిపోయిన నిర్మాణాలు ప్రారంభం
- రాజధానిలో సీఎస్ సుడిగాలి పర్యటన

తుళ్లూరు, జూన్ 9: గత ఐదేళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మళ్లీ నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అమరావతిలో నిలిచిపోయిన వివిధ భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదివారం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా రాజధాని ప్రాంతానికి గతంలో భూమి పూజ జరిగిన ఉద్ధండరాయునిపాలెంలోని సీఆర్‌డీఏ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. రాయపూడి రెవెన్యూలో నిర్మాణం పూర్తికావచ్చిన సీఆర్డీఏ రీజినల్ కార్యాలయాన్ని, అఖిల భారత సర్వీసు అధికారుల నివాసం సముదాయ భవనాలను, ఎమ్మెల్యేల క్వార్టర్లు, ఏపీ ఎన్జీవో నివాస భవనాల సముదాయాలను.. హైకోర్టు తదితర ప్రాంతాలను సీఎస్ పరిశీలించారు. శాశ్వత సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు భవనాల ఫౌండేషన్ వరకు వచ్చి ఆగిపోయిన ప్రాంతాల్లో పర్యటించారు. రాజధాని ప్రాంతం చిట్టడవిలా మారి ఉండడంతో తొలుత పెద్దఎత్తున జంగిల్ క్లియరెన్స్ పనులకు ఆదేశించారు. 200 పొక్లెయిన్లు చిట్టడవిగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేసే పనిలో నిమగ్నమయ్యాయి. పిచ్చిమొక్కలు తొలగిస్తున్నారు. రోడ్లు బాగు చేయడంతోపాటు గతంలో జరిగిన నిర్మాణాల వద్ద మళ్లీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా, జంగిల్ క్లియరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలని సీఎస్ నీరబ్ కుమార్ సూచించారు. రాజధానిలో అన్నిచోట్లా వీధి లైట్లు వెలగాలని సీఆర్డీయే అధికారులను ఆదేశించారు. ఈ నెల 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో సీఎస్ అమరావతి పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. సీఎస్‌తో పాటు సీఆర్డీఏ కమిషనర్ వివేక్, అదనపు కమిషనర్, సీఆర్డీఏ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎస్ విలేకరులతో మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన పనులు చేయడానికి 25 ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. రాజధాని రైతుల వార్షిక కౌలును త్వరలోనే అందజేస్తామని చెప్పారు. రాజధానిలో చంద్రబాబు అప్పగించిన పనులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని, రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. రైతుల ప్లాట్లలో అభివృద్ధి పనులు ముమ్మరం చేస్తామని ప్రకటించారు. రేయింబవళ్లు జేసీబీ యంత్రాలు జంగిల్ క్లియరెన్స్ పనులలో నిమగ్నమయ్యాయని, ఇప్పటికే 80 యంత్రాలు పనులు చేస్తున్నాయని తెలిపారు. నిర్మాణంలో వినియోగించి తుప్పుపట్టిన ఇనుము విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ పేర్కొన్నారు.


రాజధాని అమరావతిలో పర్యటించిన ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

చకచకా పనులు

- చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లు పరిశీలించిన సీఎస్, డీజీపీ

గన్నవరం, జూన్ 9: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఈ నెల 12వ తేదీన కృష్ణాజిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలో నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో సీనియర్ అధికారులు, టీడీపీ నేతల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు ఆదివారం పరిశీలించారు. 60 మంది కూర్చునే విధంగా 80 అడుగుల వెడల్పు, 60 అడుగుల పొడవు, 8 అడుగల ఎత్తులో స్టేజీని నిర్మిస్తున్నారు. వీవీఐపీలు, వీఐపీలు, ప్రజల కోసం 800 అడుగుల పొడవు, 420 అడుగుల వెడల్పు ఉన్న జర్మన్ హ్యాంగర్స్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని మోదీతోపాటు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖులు వస్తుండటంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో బాలింత మృతి!

- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని ఆందోళన
- రూ.8 లక్షల పరిహారంతో రాజీ!

గద్వాల క్రైం, జూన్ 9: కాన్పు కోసం వచ్చిన ఓ గర్భిణి అనుమానాస్పద స్థితిలో ఆస్పత్రిలో చనిపోయింది. అయితే, డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే ఆమె చనిపోయిందని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం కొండపల్లి గ్రామానికి చెందిన శివలీల(19)కు గత ఏడాది అదే మండలంలోని కుర్వపల్లికి చెందిన రాజుతో వివాహమైంది. నిండు చూలాలు అయిన శివలీలను ఈనెల 5న కాన్పు కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గర్భంలోని బిడ్డ హృదయస్పందన సక్రమంగా లేదని, వెంటనే సిజేరియన్ చేయాలని వైద్యులు సూచించారు. మరుసటి రోజు సిజేరియన్ చేయగా శివలీలకు మగ శిశువు జన్మించాడు. అయితే ప్రసవం అయిన వెంటనే బాలింత కోమాలోకి వెళ్లింది. దాంతో ఆమెను ఆస్పత్రి సిబ్బంది కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శనివారం అర్ధరాత్రి బాలింత మృతి చెందిందని కర్నూల్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. అయితే శివలీల అంతకుముందే చనిపోయిందని, అయినా వైద్యులు దాచిపెట్టారని ఆమె బంధువులు ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యమే శివలీల చనిపోయిందని గద్వాలలోని ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే కుర్వపల్లికి చెందిన ఓ నాయకుడు బాధిత కుటుంబానికి రూ.8లక్షల పరిహారం ఇచ్చేలా మాట్లాడి పంచాయితీ తెంచినట్లు తెలిసింది.

జూరాలకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

అమరచింత, జూన్ 9: జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల పరిధిలోని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతోంది. ఆదివారం జూరాల ప్రాజెక్టుకు 3,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. జూరాల ప్రాజెక్టులో గత వారం 3.744 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 4.618 టీఎంసీలకు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురుస్తుండటంతో రెండు రోజులుగా జూరాలకు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉంటోంది. ప్రాజెక్టు బ్యాక్ వాటర్ నుంచి సత్యసాయి పంప్ హౌస్‌ల ద్వారా సాగునీటి సరఫరా, ఇతర అవసరాలకు 149 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.



సారీ తమ్ముడు చచ్చిపోతున్నా..

- భార్య వివాహేతర సంబంధం
- మనోవేదనతో భర్త ఆత్మహత్య
- చనిపోయే ముందు సెల్ఫీ వీడియో

హుజూర్‌నగర్, జూన్ 9: "అరె తమ్ముడు, నా పిల్లలను మంచిగా చూసుకోరా. చెల్లి స్వప్న.. నేను చచ్చిపోతున్నా! మన కుటుంబాల్లో ఇలాంటి వాళ్లు ఉండొద్దు. ఎంతకైనా పోరాడు, వదలొద్దు".. అంటూ భార్య వ్యవహారంతో విసుగుచెందిన ఓ భర్త ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోలో వెళ్లగక్కిన ఆవేదన ఇది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, వద్దని వారించినా వినకపోవడంతో విసుగెత్తిన భర్త బలవన్మరణానికి పాల్పడ్డాడు. హుజూర్‌నగర్‌కు చెందిన చిట్టిప్రోలు రంజిత్(35) వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్. మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మహిళను 14 ఏళ్ల కిందట ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానికంగా సీతారాంనగర్ కాలనీలో రంజిత్ కుటుంబం అద్దె ఇంట్లో నివాసం ఉంటోంది. తన భార్య ఒక హోటల్ యజమాని కుమారుడితో వివాహేతర సంబంధం నెరుపుతున్నట్లు రంజిత్‌కు తెలిసింది. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ ఘర్షణ జరిగేది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రంజిత్ భార్య ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన రంజిత్ తన పిల్లలను తీస్కోని మఠంపల్లిలోని చెల్లెలి ఇంటికి వెళ్లాడు. శుక్రవారం హుజూర్‌నగర్‌కు తిరిగొచ్చిన రంజిత్ ఇంట్లో ఉరివేసుకున్నాడు. అంతకు ముందే సెల్ఫీ వీడియోలో తన చావబోతున్నానని, అందుకు భార్య తీరు కారణమని, తన పిల్లలను బాగా చూసుకోవాలని తమ్ముడు, చెల్లెల్ని వేడుకున్నాడు. శనివారం సాయంత్రం రంజిత్ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో పక్కింటి వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు. కాగా రంజిత్ పెట్టుకున్న సెల్ఫీ వీడియో వాట్సాప్ స్టేటస్‌ను అతని మిత్రుడు ఆలస్యంగా గమనించడంతో ఈ వీడియో వ్యవహారం బయటకు వచ్చింది. కాగా, రంజిత్ మృతికి కారణమైన భార్య, హోటల్ యజమాని కుమారుడిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి విచారిస్తున్నట్లు సమాచారం. హోటల్ యజమాని కుమారుడు, రంజిత్ భార్యను కేసు నుంచి తప్పించేందుకు కొంతమంది కీలక నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.


రంజిత్(ఫైల్)

టెస్కాబ్‌లో అవిశ్వాసంపై నేటి సమావేశం రద్దు!

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు(టెస్కాబ్)లో సోమవారం నిర్వహించాల్సిన అవిశ్వాస తీర్మానంపై సమావేశం రద్దు అయ్యింది. ఇప్పటి వరకు టెస్కాబ్ ఛైర్మన్‌గా కొనసాగిన కొండూరు రవీందర్‌రావు, వైస్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలపై పాలకవర్గ సభ్యులు ఇటీవల అవిశ్వాస తీర్మానం పెడుతూ నోటీసు ఇచ్చిన విషయం విదితమే. అయితే అవిశ్వాసాన్ని ఎదుర్కోవటం ఇష్టం లేని రవీందర్‌రావు, మహేందర్‌రెడ్డి ఇటీవల తమ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ పదవులకు రాజీనామా చేశారు. దీంతో అవిశ్వాసంపై సమావేశంతో అవసరం లేకుండాపోయింది. అయితే పాలకవర్గాన్ని ఎన్నుకోవటానికి నేడో, రేపో సమావేశం కానున్నారు. మెదక్ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని టెస్కాబ్ ఛైర్మన్‌గా చేయటానికి ముఖ్యమంత్రి, మంత్రివర్గం సుముఖంగా ఉన్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే ఎన్నిక నిర్వహించనున్నారు. ఒకటి, రెండు రోజుల్లో టెస్కాబ్ పాలకవర్గ ఎన్నికలు లాంఛనంగా జరగనున్నాయి.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- పొలంలో కరెంటు షాక్‌తో అన్నదాత మృతి

పాపన్నపేట/నార్కట్‌పల్లి, జూన్ 9: ఆర్థిక ఇబ్బందులు తాళలేక పురుగుల మందు తాగిన ఓ రైతు చికిత్స పొందుతూ మృతిచెందాడు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని కొత్తపల్లిలో టప్ప మల్లేశం(38) అనే రైతు కౌలుకు వ్యవసాయం చేస్తున్నాడు. వడగళ్ల వానతో పంట దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రుణభారం పెరిగిపోవడంతో గత నెల 30న కౌలు తీసుకున్న పొలం వద్ద పురుగు మందు తాగాడు. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఇక, నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బెండల్‌పహాడ్‌కు చెందిన యానాల కృష్ణారెడ్డి (58) అనే రైతు విద్యుదాఘాతంతో పొలంలోనే ప్రాణాలు వదిలాడు. కౌలుకు తీసుకున్న పొలంలో ఉన్న బోరు మోటారుకు మరమ్మతులు చేయించి, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు.



'హాక్ ఐ' హ్యాకర్ అరెస్టు

- ఢిల్లీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హాక్ ఐ, టీఎస్ కాప్, ఎస్ఎంఎస్ పోర్టల్ యాప్‌లను హ్యాక్ చేసి డేటా చోరీ చేసిన హ్యాకర్‌ను అరెస్టు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. ఈ నెల 8న ఢిల్లీలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హ్యాకర్ చోరీ వివరాలను databreachforum.st లో పోస్ట్ చేసి, ఆ డేటాను 150 డాలర్ల (రూ.12,529)కు అమ్మకానికి పెట్టాడని తెలిపారు. ఆసక్తి గలవారు సంప్రదించడానికి టెలిగ్రామ్ ఐడీలు కూడా అందులో ఉంచినట్లు డీజీపీ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అధునాతన సాంకేతికతతో ఢిల్లీలో 20ఏళ్ల జతిన్ కుమార్(యూపీకి చెందిన)ను నిందితుడిగా గుర్తించారన్నారు. అతడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై హైదరాబాద్‌కు తీసుకురానున్నట్లు వివరించారు. కాగా, హాక్‌ఐ యాప్ డేటాలో మొబైల్ నంబర్, చిరునామా, ఈమెయిల్ ఐడీ వంటి సమాచారమే ఉంటుందని.. డీజీపీ తెలిపారు. వినియోగదారుల వ్యక్తిగత సమాచారం లీక్ కాలేదన్నారు.

సైబర్ బాధితులకు రూ.7.9 కోట్లు రికవరీ చేశాం

- టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్

హైదరాబాద్, జూన్ 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్ల చేతిలో ఆర్థికంగా మోసపోయిన బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్ము రికవరీ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ) డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ లీగల్ సర్వీసెస్ అథారిటీ (టీజీఎస్ఎస్ఏ), టీజీసీఎస్‌బీ సంయుక్తంగా అన్ని జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల అధికారుల సమన్వయంతో ఈనెల 8న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్ విజయవంతమైందని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. టీజీసీఎస్‌బీలో 4,144 కేసులు నమోదు కాగా, జాతీయ లోక్ అదాలత్‌లో 2,973 కేసుల్లో బాధితులకు రూ.7.9 కోట్ల సొమ్మును తిరిగి ఇప్పించగలిగామని వివరించారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన లోక్ అదాలత్‌లోనూ 803 కేసులను పరిష్కరించి సైబర్ నేరగాళ్లు కొట్టేసిన రూ.3,66,83,748ను బాధితులకు ఇప్పించినట్లు వెల్లడించారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

వానాకాలం మొదలైనా పెట్టుబడి సాయమేదీ?

- రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు
- విత్తనాల కొరత రాకుండా చూడటంలో విఫలం: హరీశ్‌రావు

నంగునూరు, జూన్ 9: వానాకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించడం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. విత్తనాలకు కొరత లేకుండా చూడటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలో రైతు నాగేంద్రం సాగుచేసిన ఆయిల్ పామ్ మొదటి పంట కోత పనులు ఆదివారం చేపట్టగా.. హరీశ్‌రావు ఆ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. పంట బోనస్ హామీ బోగస్‌లా మారిందని విమర్శించారు. కేవలం సన్న వడ్లకే బోనస్ అనడం మాట తప్పడమేనన్నారు. రాష్ట్రంలో 90శాతం మంది రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. అలాగే, పామాయిల్ దిగుమతిపై తొలగించిన సుంకాన్ని మళ్లీ విధించాలని హరీశ్‌రావు ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ రైతులను ప్రోత్సహించాలన్నారు.


ఆయిల్ పామ్ గెలను పరిశీలిస్తున్న హరీశ్‌రావు

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాల అర్బన్, జూన్ 09: స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయూ) ఆవిర్భవించి 77 ఏళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా ఎస్టీయూ సంఘ జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీయూ భవన్‌లో సంఘ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సంఘ వ్యవస్థాపకులు ముగ్దుం మొహినొద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో ఎస్టీయూ ముందుంటుందన్నారు. జీవో నెం 317 బాధితులకు న్యాయం చేయాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యలను పరిష్కరించాలని, జెఎల్ పదోన్నతులు కల్పించాలని, రెగ్యులర్, మండల, జిల్లా విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడిగా ఈశ్వర్

కొడిమ్యాల, జూన్ 9: కొడిమ్యాల పట్టణ పద్మశాలీ సేవా సంఘం(ట్రస్ట్) అధ్యక్షునిగా బొమ్మకంటి ఈశ్వర్‌ను సభ్యులు ఆదివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అంకం దశరథం, కోశాధికారిగా వేముల రవీందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలీ సేవా సంఘం గాజుల లక్ష్మన్, కొడిమ్యాల పట్టణ అధ్యక్షుడు అంకం రాజేశం, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు మార్గం చిరంజీవి, యువ నాయకులు మహేష్, ఎస్వంత్, సత్యం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్: పద్మశాలి మండల నూతన కమిటీ ఎన్నికలను మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం భవనంలో నిర్వహించుకున్నారు. ఆదివారం సంఘ భవనంలో సంఘం సభ్యులు నూతన కమిటీ కార్యవర్గాని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడుగా రుద్ర రమేష్, ఉపాధ్యక్షులుగా సాంబారి ప్రశాంత్, కోశాధికారిగా రుద్ర రాజ్‌కుమార్, దేవాలయ కమిటీ సభ్యులుగా తోట రవిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘంలోని సభ్యులను ఏకతాటికి తీసుకొచ్చి వారి సుచనలు, సలహాలతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అధ్యక్షుడుగా ఎన్నికున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబారి శంకర్, మాజీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీరాజం, దేవాలయ కమిటీ మాజీ సభ్యులు గుజ్జేటి నర్సయ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రామోజీ రావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు

జగిత్యాల టౌన్, జూన్ 9: ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కోన్నారు. రామోజీ రావు మరణం పట్ల సంజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గొప్ప గర్వకారణమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

గొల్లపల్లి: అక్షర సూరీడు రామోజీ రావు అర్థాంతరంగా అస్తమించడం మీడియా ప్రపంచానికే కాకుండా యావత్ సమాజానికి తీరని లోటని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొల్లె రాజన్న అన్నారు. ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామోజీ రావుకు పాత్రికేయులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామోజీ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈనాడు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు పత్రికా ప్రపంచానికి వన్నె తెచ్చారని, సినీ, వ్యాపార రంగాల్లో ఆయన చేసిన సేవలను కొనియాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు ఆయన మృతి తీరని లోటని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బొల్లె రాజన్న, గౌరవ అధ్యక్షులు గంది వేణు, బుర్ర మహేష్ గౌడ్, గట్ల శ్రీధర్, మహాంకాలి చంద్రశేఖర్, చౌట్‌పెల్లి తిరుపతి, జంగిలి సత్తయ్య, ఖాజామియా, మద్దెల గోవర్ధన్, తదితర పాత్రికేయులతో పాటు సీఐటీయూ మండల శాఖ అధ్యక్షుడు జంగిలి ఎల్లయ్య, నాయకులు రాజేశం పాల్గొన్నారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరం

జగిత్యాల టౌన్, జూన్ 9: జిల్లా కేంద్రంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆదివారం ప్రముఖ నేత్ర వైద్యుడు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని 18 మంది నిరుపేదలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు అందజేశారు. అనంతరం రోగులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యుడు విజయ్ తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా 1,635 మంది గైర్హాజరు - నిమిషం నిబంధనతో జిల్లాలో వెనుదిరిగిన విద్యార్థులు - పరీక్ష కేంద్రాలను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్





జగిత్యాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ యాస్మిన్ బాషా, కోరుట్లలో అలస్యంగా వచిన అభ్యర్థులను అనుమతించని అధికారులు, కొడిమ్యాలలో హాల్ టికెట్ నంబర్లను చూసుకుంటున్న అభ్యర్థులు

జగిత్యాల అర్బన్, జూన్ 9: జగిత్యాల జిల్లాలో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. జిల్లా కేంద్రంలోని పలు గ్రూప్1 పరీక్ష కేంద్రాలను ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 22 సెంటర్లు ఏర్పాటు చేశామని, సుమారు 7,692 మంది పరీక్ష రాయాల్సిఉండగా, 6,057 మంది పరీక్షలు రాసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,635 మంది పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. నిమిషం నిబంధన కారణంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎనిమిది మంది అభ్యర్థులు వెనుదిరిగి వెళ్లారు. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి తనిఖీలు నిర్వహించి అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించగా, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా అనేక మంది విద్యార్థులు నిరాశతో వెనుదిరిగి వెళ్లిపోయారు. ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సులు నడపగా, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. కలెక్టర్ యాస్మిన్ బాషా ధరూర్‌లో గల మౌంట్ కార్మెల్, మానస, నలంద డిగ్రీ కళాశాల, ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఆమె వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు. పొలాస, జేఎస్టీయూ కొండగట్టు, సూర్య గ్లోబల్ స్కూల్ పరీక్ష కేంద్రాలను సందర్శించి, పరీక్ష తీరును పర్యవేక్షించారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, స్థానిక ఎస్‌కేఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశామని, ఎలాంటి అవాంతరాలు లేకుండా గట్టి బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంత వాతావరణంలో ముగిసిందన్నారు. ఆయన వెంట ఆదనపు ఎస్పీ వినోద్‌కుమార్, డీఎస్పీ రఘుచందర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

● టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో భాగంగా ఓ సెంటర్‌లో పరీక్ష రాసిన కొందరు అభ్యర్థులు ఇన్విజిలేటర్ నిర్లక్ష్యంగా కారణంగా తాము నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష అనంతరం అభ్యర్థులు మాట్లాడుతూ రూం నంబర్ 213లో సుమారు 24 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవగా, చివరి అరగంట ఉండగానే లాస్ట్ ఐదు నిమిషాలు అని ఇన్విజిలేటర్ పేర్కొంటూ తమను మిస్‌గైడ్ చేశాడని అభ్యర్థులు ఆరోపించారు. ఇన్విజిలేటర్ నిర్లక్ష్యం కారణంగా ఆదరాబాదరాగా సమయం లేదన్న ఆలోచనతో ప్రశ్నలు చూడకుండానే కొన్నింటికి ఆన్సర్‌లు బబ్లింగ్ చేశామన్నారు. బబ్లింగ్ పూర్తయ్యాక సుమారు 25 నిమిషాలు తమను రూంలోనే కూర్చోబెట్టారని వాపోయారు. ఇదే విషయాన్ని సెంటర్‌లో ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్తే సమస్య ఉంటే లీగల్ ప్రోసీడ్ అవ్వాలని సమాధానం ఇచ్చారని ఆరోపించారు.

కొడిమ్యాల: మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూలో ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు వచ్చిన అభ్యర్థులు రెండు వరుసలలో రోడ్డు వరకు బారులు తీరారు. నాచుపల్లి జేఎన్‌టీయూలో 696 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాలిసి ఉండగా 517 మంది హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ సురేష్‌అర్జుల్లా తెలిపారు. 179 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రానికి అనుమతి ఇచ్చారు. 10 గంటల తర్వాత గేట్ మూసివేయగా ఐదుగురు అభ్యర్థులు రెండు నిమిషాలు ఆలస్యంగా రావటంతో జేఎన్‌టీయూ సిబ్బంది అనుమతించలేదు. దీంతో నిరాశతో వెనుతిరిగిపోయారు. అడిషనల్ ఎస్పీ బీంరావు, మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో మల్యాల ఎస్సై రహీం, జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం, పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందో బస్తు నిర్వహించారు. పరీక్ష సరళిని అడిషనల్ కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో అనిల్‌కుమార్ పర్యవేక్షించారు.

కోరుట్ల: పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. అలస్యంగా వచ్చిన ముగ్గురు అభ్యర్థులను అధికారులు అనుమతించలేదు. పట్టణంలోని మూడు కేంద్రాల్లో 984 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలిసి ఉండగా 752 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఎస్‌బీ డీఎస్పీ రవీందర్, కోరుట్ల ఆర్డీవో అనంద్‌కుమార్ పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

మున్నూరుకాపులు అన్ని రంగాల్లో ముందుండాలి

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

జగిత్యాల అర్బన్, జూన్ 9: వ్యవసాయంతో పాటు అన్నిరంగాల్లో మున్నూరు కాపు సమాజం ముందుండాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన జిల్లాస్థాయి మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం, ఆత్మీయ సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మున్నూరుకాపు కులబాంధవులు కేవలం రైతులుగా మాత్రమే కాకుండా విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణించాలన్నారు. జగిత్యాల జిల్లాలో మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామం అన్నారు. మున్నూరుకాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకా రాలు ఉంటాయన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మునికొండ వెంకటేశ్వర్, ప్రధాన కార్యదర్శి మంగారపు లక్ష్మణ్ జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లైన వొడ్నాల



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజశేఖర్, చిట్ల రమణ, జిల్లా కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జిల్లాలోని నలుమూలల నుంచి మున్నూరు కాపు సంఘాల ప్రతినిధులు, బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మల్యాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

మల్యాల, జూన్ 9: మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2006-08 విద్యసంవత్సరం విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ కళాశాల రోజులను గుర్తు చేసుకున్నారు. దాదాపు రెండు దశాబ్దాలకు ఒక్క చోట కలవడంపై వారంత ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అప్పటి కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు

● **కోరుట్ల మండలంలో..**



సమ్మేళనంగా ఏర్పడిన పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్: కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 సంవత్సరం విద్యను అభ్యసించిన విద్యార్థులు మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర దేవాలయం వద్ద అపూర్వ సమ్మేళనంగా ఏర్పాడ్డారు. వారికి విద్యాబోధనలు చేసి ఉపాధ్యాయులను సన్మానించారు. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

- కరాటే చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్

కోరుట్ల, జూన్ 9: శరీర ధృడత్వానికి కరాటే ఎంతో దోహద పడుతుందని, ఆత్మవిశ్వాసం సైతం పెరుగుతుందని కరాటే చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో కటకం సంఘయ్య కళ్యాణ భవనంలో కోరుట్ల ఒకినావా స్కూల్ అఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికేట్లు, బెల్ట్‌లను అందించారు. ఈ సందర్భంగా కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు వివిధ విభాగంలో టెస్టులను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి సర్టిఫికెట్లతో పాటు బెల్ట్‌ల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరాటే చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ మాట్లాడారు. కరాటే శిక్షణతో అత్మవిశ్వాసం పెపొందుతుందని అన్నారు. కోరుట్ల పట్టణంలో కరాటే శిక్షణలో రాణిస్తున్న అసోసియేషన్ నిర్వహకుడు అల్లే రమేష్‌ను వసంత్ కుమార్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కటకం జగదీశ్వర్, అల్లె సురేష్, ఉరుమడ్ల బ్రహ్మం, కిశోర్, జైదీప్, రాహుల్, రనీష్, ప్రభంజన్‌లు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా రోడ్లు..
అధ్వానంగా కల్వర్టులు

నిధులు మంజూరైనా ముందుకు రాని కాంట్రాక్టర్లు

మెట్‌పల్లి రూరల్, జూన్ 9: మండలంలోని గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వర్షాలకు దెబ్బతిన్న రహదారులపై ప్రాణాలు అరచేతిలో పెట్టకొని ప్రజలు ప్రయాణం కొనసాగిస్తున్నారు. గత వర్షాలకు చాలా గ్రామాల్లో రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఆ సమయంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులకు నిధులు మంజూరు చేయించారు. నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నోచుకోక ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పలు గ్రామాల్లోని రహదారుల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రహదారుల, భవనాలశాఖ ఆధ్వర్యంలో రోడ్డు నిర్మాణం, మరమ్మతులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు వెనుకడుగు వేస్తున్నట్లు సమాచారం. గతంలో చేసిన పనులకు బిల్లులు ఆలస్యంగా రావడంతో నష్టపోయినట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారు.

ప్రస్తుత ప్రభుత్వ నిధులు మంజూరు చేసినా కొన్ని చోట్ల పనులు చేపట్టడానికి కాంట్రక్టర్లు ఆసక్తి చూపడంలేదు. దీంతో వర్షాకాలం ప్రారంభం అవుతున్న పనులు పూర్త య్యేలా కనిపించడం లేదు. మండలంలోని గ్రామాల మీదుగా ప్రతి నిత్యం వేరే మండలాలు, జిల్లాలకు ఈ రహదారుల గుండా ప్రయాణం కొనసాగుతుంది. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వాటి పరిస్థితి సందిగ్ధంలో పడింది. పల్లెల్లోని రోడ్ల పనులకు వివిధ గ్రాంట్ల కింద నిధులు మంజూరు చేసినా సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనులు నిలిచి ప్రయాణికులు, ప్రజలు, రైతులు, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నిధులు మంజూరైనా గ్రామాలు..

మండలంలోని దెబ్బతిన్న ఆత్మకూర్, పాటిమీదతండా గ్రామాల మధ్య ఉన్న లోవల్ కల్వర్టు నిర్మాణానికి రూ. 53లక్షలు, అల్లూరిసీతారామా తండా శివారులోని దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు రూ. 81లక్షలు, చౌలమద్ది, వెల్లుల్ల గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి రూ. ఐదు లక్షలు, రామలచ్చక్కపేట, ఏఎస్‌ఆర్‌తండా గ్రామాల మధ్యలో రూ. 1.53కోట్లు పనులకు టెండర్లు పూర్తి అయినా పనులు మాత్రం ప్రారంభించలేదు. వెల్లుల్ల, మాసాయిపెట గ్రామాల మధ్య రూ. 62లక్షలు, జగ్గాసాగర్, బండలింగాపూర్ గ్రామాలకు రూ. 15లక్షలు, పెద్దాపూర్, రామలచ్చక్కపేటలకు రూ. 2.80కోట్లు, రామలచ్చక్కపేట బైపాస్ రోడ్డు నిర్మాణంకు రూ. 60లక్షలు, కోండ్రికర్ల, జగ్గాసాగర్ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయిన టెండర్ కాలేదు. పెద్దాపూర్ క్యాంపు రోడ్డుకు రూ. 68లక్షలు పనులు పూర్తి అయింది. చౌలమద్ది, మారుతీ నగర్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణాని కి రూ. 60 లక్షలు నిర్మాణం కొనసాగుతోంది. కోండ్రికర్ల, కోనరావుపేట గ్రామాల మధ్య బ్రిడ్జి పనులకు టెండర్ పూర్తి అయినా పనులను ప్రారంభం కాలేదు.



పాటిమీదితండా శివారులో వర్షానికి కోట్టుకుపోయిన రహదారి

ముందుకు రాని కాంట్రాక్టర్లు..

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు ఆలస్యంగా బిల్లులు రావడం, మరికొన్ని బిల్లులు, పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం పనులు చేసినా బిల్లులు వస్తాయనే నమ్మకం లేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పనులు చేయడానికి సుముఖత చూపట్లేదు. గత కేసీఆర్ ప్రభుత్వం హయాంలో మండలంలో దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణానికి కోట్లల్లో నిధులు మంజూరు చేశారు. కొన్ని గ్రామాల్లో రహదారుల పనులు జరుగుతున్నాయి. మరికొన్ని గ్రామాల్లో పూర్తైనా, కొన్ని గ్రామాల్లోని పనులకు టెండర్ దశలో ఉన్నాయి. ఎన్నికలు నాలుగైదు నెలలు ఉన్నాయనగా ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయటంతో కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవటానికి కారణంగా తెలుస్తోంది. మరోవైపు దెబ్బతిన్న ఇరుకు రోడ్లు, గుంతలమయంగా మారిన అనేక రహదారుల్లో వాహనాదారులు ప్రయాణించలేక నరకం చూస్తున్నారు. పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు వాటిని ప్రారంభించడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఆత్మకూర్ శివారులోని వరుద ఉధృతికి దెబ్బతిన్న రహదారి

దెబ్బతిన్న రోడ్డుపై నరకం చూస్తున్నాం

కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు



జగ్గసాగర్ నుంచి కోంర్రికర్ల, బండలింగాపూర్ గ్రామాల రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో గుంతలు ఏర్పాడ్డాయి. వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ప్రతి నిత్యం గ్రామం నుంచి పొలాలకు, ఇతర పనులకు వేరే గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు మీద వాహనాలను నడపాలంటేనే నరకం అనుభవిస్తున్నాం. నిధులు మంజూరైనా ఇప్పటి వరకు పనులు చేయడా నికి ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని పనులను త్వరగా చేపట్టాలి.

ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి

అన్వర్, పంచాయతీరాజ్ ఇన్‌చార్జి డీఈ, మెట్‌పల్లి

అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు ఆగిపోయాయి. పనులు మొదలు పెట్టాలని కాంట్రాక్టర్లకు సూచిస్తున్నాం. ఎన్నికలకు ముందు మండలంలోని గ్రామాల్లోని రోడ్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. కొన్ని పనులకు కాంట్రాక్టర్లు దక్కించుకోని అగ్రిమెంట్ చేసుకున్నారు. ఎన్నికల ముందే అన్ని రోడ్ల పనులకు టెండర్ కాల్ చేశాం. కానీ కొన్ని రోడ్ల పనుల టెండర్లకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. మిగిలిపోయిన రోడ్లకు అధికారుల ఆదేశాల మేరకు మళ్లీ టెండర్ కాల్ చేస్తాం. పనులను త్వరగా మొదలు పట్టాలని ఆదేశించడం జరిగింది.

నవ్య

కుటుంబ కదంబం

పెళ్లి తరువాత చాలామంది మహిళలు ఇళ్లకే పరిమితమై పోతారు. జ్యోతి శ్రీవాస్తవ పరిస్థితీ అదే. ఇంజనీరింగ్ చదివి... రాకెట్లు డిజైన్ చేసిన ఆమె కెరీర్... వివాహం అయ్యాక అమాంతం ఆగిపోయింది. కానీ బిడ్డ పుట్టాక... ఆమె ఆలోచనే మారిపోయింది. ఒక తల్లిగా గడించిన అనుభవాన్ని... ఫుడ్ బ్రాండ్‌గా మార్చి... పారిశ్రామికవేత్తగా సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. నేడు ఎందరో తల్లులకు అవగాహన కల్పిస్తున్నారు.



ఆ తల్లులకు వందనం

"అశోక విశ్వవిద్యాలయం ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం... 73 శాతం మంది భారతీయ మహిళలు మొదటి బిడ్డ పుట్టాక ఉద్యోగం వదిలేస్తున్నారట. ఆ నివేదిక చదివాక ఆశ్చర్యం అనిపించింది. ఇల్లు, పిల్లలు, బాధ్యతలంటూ ఆడవారు తమ కెరీర్ గురించి ఆలోచించడంలేదు. వెనక్కి తిరిగి చూసుకొంటే... నా పరిస్థితీ అదే. మా స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని మీరట్. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చేశాను. వెంటనే ఉద్యోగం వచ్చింది. వృత్తిలో భాగంగా భారత సైన్యం కోసం రాకెట్లు డిజైనింగ్ చేశాను. అది నాకు ఎంతో ఇష్టమైన కొలువు. దాని కోసం నానోటెక్నాలజీ, రాకెట్ ప్రొపెల్లెంట్స్‌లో స్పెషలైజేషన్ చేశాను. అయితే అక్కడ విపరీతమైన పని. క్షణం తీరిక దొరికేది కాదు. జీతం మాత్రం చాలా తక్కువ. పనికి... జీతానికి పొంతన లేదు. దాంతో రెండున్నరేళ్ల తరువాత, అంటే 2018లో ఉద్యోగం వదిలేశాను. అనంతరం ఫ్రీలాన్సర్‌గా కొన్ని వాయుసేన ప్రాజెక్ట్‌కు పని చేశాను. ఎందుకో అది కూడా నాకు సంతృప్తినివ్వలేదు. అదే సమయంలో నాకు పెళ్లయింది. కొన్నాళ్లు ప్రాజెక్ట్ కొనసాగించాను.

అనుభవం నుంచి...

ఏడాది తరువాత నేను గర్భవతిని అయ్యాను. అప్పుడు మొదలయ్యాయి నా కష్టాలు. పుట్టబోయే బిడ్డ కోసమే కాదు... నా గురించి కూడా నేను శ్రద్ధ తీసుకోవాలి కదా. అందుకే ప్రాజెక్ట్ అన్నీ పక్కన పెట్టేశాను. బాబు పుట్టాడు. తల్లి పాలు పట్టే విషయంలో సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత వాడికి అందించే ఆహారం విషయంలోనూ అయోమయం. ఒక తల్లిగా పిల్లాడికి బలవర్ధకమైన ఆహారం ఇవ్వాలనేది నా తపన. చిరుధాన్యాల్లో అయితే పోషకాలు పుష్కలంగా ఉంటాయని, కొన్ని రోగాలను నయం చేసే శక్తి కూడా వాటిల్లో ఉందని అర్థమైంది. తల్లి పాలలోని గుణాలు ఇందులోనూ ఉన్నాయి. మిల్లెట్స్ పిల్లల ఎదుగుదలను గణనీయంగా పెంచుతాయని పలు నివేదికలు పేర్కొన్నాయి. వీటన్నటి నేపథ్యంలో దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని పించింది.

ప్రత్యేక కోర్సులు చదివి...

బిడ్డ పోషణకు సంబంధించి పూర్తి అవగాహన కావాలి. అందు కోసం యునిసెఫ్ 'ఐవైసీఎఫ్' (ఇన్‌ఫ్యాంట్ అండ్ యంగ్ చైల్డ్ ఫీడింగ్) కోర్సు చదివాను. దాంతోపాటే 'చైల్డ్ అండ్ మెటర్నల్ న్యూట్రిషన్' సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేశాను. ఆ తరువాత నాలాంటి తల్లులకు పిల్లల ఆరోగ్యం, పోషకాహారం గురించి అవగాహన కల్పించేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో 'లిటిల్ చెర్రీ మామ్' పేరుతో పేజీ ఒకటి తెరిచాను. కెమికల్ ఇంజనీరింగ్ చదివిన నాకు ఫుడ్ ప్రాసెసింగ్ మీద అవగాహన ఉంది. భారీ ప్రాజెక్టులకు పని చేసిన అనుభవం ఉంది. అందుకే ఎవరో తెలిసీ తెలియక అన్న మాటలు నేను పట్టించుకోలేదు. నేను అందించే సమాచారం కొందరు చంటి బిడ్డల తల్లులకైనా చేరితే చాలనుకున్నాను.

> ఆరంభంలో కొందరు నన్ను ఎగతాళి చేశారు. హేళనగా మాట్లాడారు. 'ఈమెకేం తెలుసు' అన్నట్టు కొందరు బంధువుల, స్నేహితులు నా మీద జోక్‌లు వేశారు. 'నాడు మంచి ఉద్యోగం వదిలి తప్పు చేశావు' అన్నారు. అవేవీ పట్టించుకోలేదు.



మా అబ్బాయి పేరుతో...

పసి పిల్లల ఎదుగుదలకు సంబంధించి ఆయుర్వేదంలో పేర్కొన్న వివిధ రకాల మూలికల గురించి కూడా చదివాను. వాటి ఔషధ గుణాలకు సంబంధించిన సమాచారం సేకరించి పెట్టుకున్నా. వీటన్నిటినీ క్రోడీకరించి, మిల్లెట్స్‌తో రోజుకు మూడు రకాల వంటలు ప్రయత్నించాను. పోషక విలువలే కాదు, రుచి కూడా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నా. ఎందుకంటే రుచికరంగా లేకపోతే పిల్లలు ముట్టుకోరు. అలా కొన్ని రెసిపీలు సిద్ధమయ్యాక మా అబ్బాయి పేరుతో చిరుధాన్యాల ఆధారిత 'లిటిల్ చెర్రీ ఫుడ్స్' కంపెనీ ప్రారంభించాను. చిన్నారులకు నాణ్యమైన, పోషక విలువలు ఉన్న, తాజా ఆహారం అందించాలనే లక్ష్యంతో దీన్ని నెలకొల్పాను.

సవాళ్లు ఎదురైనా...

ఒకానొక దశలో ఇక నా వృత్తిగత జీవితం ముగిసిపోయిందని అనుకున్నా. ఆ సమయంలోనే ఇన్‌స్టాలో నేను పెట్టిన పోస్ట్‌లకు క్రమంగా వీక్షకులు పెరిగారు. కొద్ది రోజుల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటింది. అది నాకు నూతనోత్తేజాన్ని ఇచ్చింది. ఆ ఉత్సాహంతోనే కంపెనీ పెట్టాలనే నిర్ణయానికి వచ్చాను. అయితే దానికి డబ్బు ఎక్కడి నుంచి తేవాలి? అది పెద్ద సమస్యగా మారింది. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మావారు నాకు అండగా నిలిచారు. కొంతవరకు ఆర్థిక వనరులు సమకూర్చారు. మిగిలిన పెట్టుబడి కోసం నేను ఆన్‌లైన్‌లో వర్క్‌షాప్స్ నిర్వహించాను. కానీ ఇంకా లోటు. దాంతో బ్యాంకు లోను తీసుకొని వ్యాపారం మొదలుపెట్టాను. సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ ప్రాంతాల్లోని నవజాత శిశువుల తల్లులకు చేరువయ్యే ప్రయత్నం చేశాను. తొలి విడత ఉత్పత్తులు మార్కెట్‌లోకి విడుదల చేసే నాటికి మావద్ద యాభై వేల పైచిలుకు తల్లులతో కూడిన అతిపెద్ద సమూహం ఒకటి ఏర్పడింది. ఆ తరువాత నా పని సులువైంది. కష్టానికి ఫలితం దక్కింది. ఏడాది తిరక్కుండానే మా బేబీ ఫుడ్స్‌కు మార్కెట్‌లో మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు మా టర్నోవర్ కోటి రూపాయలు దాటింది. నేటికీ మిల్లెట్ ఫుడ్ మీద అవగాహన కల్పిస్తున్నాను. వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాను. సంపాదన, సంతృప్తి... రెండూ దక్కుతున్నాయి. ఇదంతా అంతమంది తల్లులు నాపై ఉంచిన నమ్మకం. ఆ తల్లులందరికీ నా వందనం."

మార్పు యోధులు...

వారియర్స్ వితవుట్ ఎ కాజ్...

పేదలకు, అణగారిన వర్గాలకు ఏదైనా మేలు చేద్దామనే తపనతో నలుగురు కాలేజీ అమ్మాయిలు ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో.. ఇప్పుడు మూడువందల మందికి పైగా వాలంటీర్లతో... దేశంలోని వివిధ నగరాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పందించే మనసుంటే... సాయం చెయ్యడానికి వయసుతో, ఆర్థిక స్థాయితో సంబంధం లేదని నిరూపిస్తోంది ఈ యువ బృందం.



2020... జన జీవనంలో కొవిడ్ మహమ్మారి రేపిన అల్లకల్లోలాన్ని చూసి చలించిపోయారు అనూష అత్రి, భవానీ సింగ్, ఖుషీ సింగ్, వంశికా మెహతా. ఆ నలుగురు అప్పుడే టీనేజీ దాటిన స్నేహితులు. ఢిల్లీలో చదువుకుంటున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్న ప్రజానీకానికి తమ వంతుగా ఏదైనా చెయ్యాలనుకున్నారు. తమ పాకెట్ మనీని పోగేసి... మాస్కులు, శానిటైజర్లు కొని... మురికివాడల ప్రజలకు పంచిపెట్టారు. ఆ తరువాత నిత్యావసరాలను కూడా అందించారు. ఈ క్రమంలో... ఆ ప్రజల అత్యవసరాలను ప్రత్యక్షంగా గమనించి, అర్థం చేసుకున్నారు. సామాజిక సంక్షేమం కోసం ఒక స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రిజిస్టర్ చేశారు. అదే 'వారియర్స్ వితవుట్ ఎ కాజ్'. "ఒక మార్పు తేవడానికి మనం దోహద పడడం వెనుక ఎలాంటి కారణం ఉండవలసిన అవసరం లేదనేది మా ఉద్దేశం. తోటివారి కష్టాలకు స్పందించి, వారికి సాయం చేసే సున్నితత్వం సమాజంలో పెరగాలి. ఆ దిశగా చైతన్యాన్ని వ్యాప్తి చెయ్యాలని, దీర్ఘకాలంలో... పేద వర్గాలను వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా చెయ్యాలని అనుకున్నాం. మురికివాడల్లో మా ప్రయత్నాన్ని ప్రారంభించాం" అని వివరించారు ఆ ఫ్రెండ్స్. కేవలం ఏదో ఒక అంశానికే పరిమితం కాకుండా... వైద్య శిబిరాల ఏర్పాటు, ఎడ్యుకేషన్ వర్క్‌షాపుల నిర్వహణ, శానిటరీ ప్యాడ్స్, ఆహారం, దుస్తులు, స్టేషనరీ, పుస్తకాల్లాంటివాటి పంపిణీతో సహా... విస్తృతమైన కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో...

"అవసరాలు తీర్చడం, ఆసరాగా నిలబడడం, విద్యకు, ఉపాధికి సహకారం అందించడం... ఇవీ మా ప్రాధాన్యాలు. అదే సమయంలో మౌలిక సదుపాయాలను, ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నాం. విద్యుత్, పారిశుధ్య సదుపాయాలను అందుబాటులోకి తేవడం కూడా దీనిలో భాగం. మొత్తంగా వారి జీవన నాణ్యతను పెంచడానికి దోహదం చేస్తున్నాం" అని వారు చెబుతున్నారు. మురికివాడల్లో పిల్లలకు పాఠాలు చెప్పడం, ఆర్థిక విషయాలపై అవగాహన కల్పించడంతోపాటు ఢిల్లీలోని సిఆర్ఆర్ఐ మురికివాడలో కుట్లు, అల్లికలు లాంటి విషయాల్లో దాదాపు ముప్ఫై మంది మహిళలకు ఈ ఎన్జీవో శిక్షణనిచ్చి.. ఉత్పత్తులు తయారు చేయిస్తోంది. వాటిని మార్కెట్లలో, ఎగ్జిబిషన్లలో విక్రయించి... ఆ మహిళలకు శాశ్వతమైన ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంది. వీధి వర్తకులకు, చిన్న బండ్ల మీద సరుకులు అమ్ముకొనేవారికి ఎండ తీవ్రత నుంచి ఊరట కలిగించడానికి... కిందటి ఏడాది ఈ ఫ్రెండ్స్ ప్రారంభించిన 'బీట్ ది హీట్' కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా... పెద్ద గొడుగులు, టోపీలు, శీతల పానీయాలు, నీరు పంపిణీ చేస్తున్నారు. "వివిధ ప్రాంతాల్లో యాభైవేల మందికి వాటిని అందజేశాం. ఈ ఏడాది ఇప్పటికే అయిదు వేలమందికి పైగా ప్రయోజనం పొందారు. మరెంతో మందికి మా సేవలు అందించాల్సి ఉంది. దీనిలో ప్రజలను కూడా భాగస్వాముల్ని చేస్తున్నాం" అని చెబుతున్న 'వారియర్స్' ద్వారా గత మూడేళ్ళలో వివిధ సాయాలు అందుకున్నవారి సంఖ్య నాలుగు లక్షలకి పైనే.

నవ్య | చిత్రజ్యోతి

ఈ పుట్టిన రోజు ఎంతో ప్రత్యేకం



వెండి తెరపై 'సమరసింహ'మైన బాలకృష్ణ విశ్వరూపం చూసి అభిమానులు ఏనాడో తరించి పోయారు. ఆ హోరులో బాక్సాఫీస్ వసూళ్ల పండగ చేసుకుంది. ఆ తాకిడికి రికార్డులు దాసోహం అయ్యాయి.. బాలయ్య చేతిలోని ఆయుధమే కాదు కంటి చూపు, మాట కూడా పదునే... అందుకే ఈ నట 'సింహ'నికి జనం నీరాజనాలు పట్టారు. రాజకీయాల్లోకి అడుగు పెడితే అక్కడ కూడా ఆయన్ని ఘనంగా ఆదరించారు. మూడో సారి కూడా ఆయన్ని శాసన సభ్యుడిగా గెలిపించి హ్యాట్రిక్ వీరునిగా నిలబెట్టారు. ఒక సినీ హీరో ఇలా వరుసగా మూడు సార్లు అసెంబ్లీకి ఎన్నిక కావడం చరిత్రలో ఇదే ప్రథమం. అంతకు ముందు ఎన్టీఆర్‌కు ఇటువంటి రికార్డ్ ఉన్నా ఆయన సినిమాల నుంచి రాజకీయ రంగంలోకి వెళ్లిన తర్వాత ఆ ఘనత సాధించారు. కానీ సినీ రంగంలో ఉంటూనే రాజకీయ రంగంలో కూడా రికార్డులు క్రియేట్ చేసిన ఏకైక హీరో బాలయ్యే. శాసన సభ్యుడిగా హ్యాట్రిక్ విజయం సాధించిన నేపథ్యంలో వస్తున్న పుట్టిన రోజు (జూన్ 10) కావడంతో ఈ రోజు చాలా ప్రత్యేకతను సంతరించుకుంది.



తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వంలో 'తాతమ్మ కల' (1974) చిత్రంతో ప్రారంభమైన బాలకృష్ణ చలన చిత్ర యాత్ర ఇంకా నిర్విఘ్నంగా, నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఆయనతో నటన ప్రారంభించిన హీరోలు, తర్వాత వచ్చిన వారూ మధ్య మధ్యలో గ్యాప్ తీసుకున్నా బాలయ్య మాత్రం ఆగిపోలేదు, అలసిపోలేదు. ఈ ఐదు దశాబ్దాల నట జీవితంలో భారీ విజయాలే కాదు..కొన్ని అపజయాలు కూడా ఉన్నాయి.. అపజయానికి కుంగిపోలేదు. విజయానికి దగ్గర దారులు వెదుకుతూ రాజీ పడలేదు.

భారతీయ నట వారసుల్లో నందమూరి బాలకృష్ణ ప్రత్యేకత వేరు.. తన సమకాలిక హీరోలు సాంఘిక చిత్రాలకే పరిమితం కాగా పౌరాణిక, జానపద, చారిత్రక, సైన్స్ ఫిక్షన్ చిత్రాల్లో సైతం బాలకృష్ణ నటించి తండ్రి ఎన్టీఆర్‌కు తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారు.

తెలుగు భాష పట్ల బాలకృష్ణకు ఎంతో గౌరవం. స్వచ్ఛమైన ఉచ్చారణతో, తెలుగుతనం ఉట్టిపడే పదాలతో ఆయన డైలాగులు చెప్పే తీరు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. అలాగే ఈ నందమూరి అందగాడు ముఖ కవళికల్లో, అనర్గళంగా సాగే మాటల్లో పౌరుషం శివమెత్తి నాట్యం చేస్తుంటుంది. అందుకే బాలయ్య డైలాగులు అంటే ఫ్యాన్స్ లో అంత క్రేజ్.. ఇక ఆయన కత్తి పట్టి రంగంలోకి దిగితే యాక్షన్ పంట పండినట్లే. తనకు ఉన్న ఇమేజ్‌కి భిన్నంగా నిజ జీవితంలో బాలకృష్ణ వ్యవహరిస్తుంటారు. నలుగురిలో మామూలుగా కనిపిస్తే హీరోగా తన ఇమేజ్ దెబ్బ తింటుందేమో అనే అభద్రత భావం బాలయ్యలో బొత్తిగా కనిపించదు. తన కారుని తనే డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళడం ఆయనకి ఒక సరదా. అలాగే అందరితో జోవియల్‌గా మాట్లాడుతుంటారు.

క్రమశిక్షణ.. ముక్కుసూటి మనస్తత్వం

బాలకృష్ణ తండ్రిలాగే క్రమశిక్షణకు ప్రాణం ఇస్తారు. అలాగే ఆయన నిర్మోహమాటి. ముక్కుసూటి మనస్తత్వం కలవారు. నాన్చుడు వ్యవహారం ఆయనకి నచ్చదు. ఏ విషయమైనా వెంటనే తేల్చేయాల్సిందే. నటన అనేది ఒక ఉద్యోగంగా భావించకుండా ఓ కళగా ఆరాధించే వ్యక్తి కావడం వల్లే ఐదు దశాబ్దాల నుంచి విరామం లేకుండా పనిచేస్తూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నారు.

రామోజీ సేవలు అజరామరం



అక్షర యోధుడు రామోజీరావు మృతికి నివాళిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొని రామోజీరావు సేవలు అజరామరమని కొనియాడారు. నిర్మాత కేఎస్ రామారావు, చదలవాడ శ్రీనివాసరావు, స్రవంతి రవికిషోర్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, విజయేంద్రప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, టీఎఫ్‌పీసీ అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, సెక్రటరీ ప్రసన్నకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd.,Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 620/A, Housing Board Area,Near Manair Hanuman Temple, Karimnagar 505 001, Telangana. Editor: **K. Srinivas,** Phone No:9985411279, RNI No: APTEL/2003/09742, **Managing Director : Vemuri Radha Krishna**, Founder : K.L.N. Prasad.